క్లుప్తంగా

రైతులకు రుణాలు పంపిణీ

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని 40 మంది రైతులకు రూ.30 లక్షల వ్యవసాయ రుణాలను సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు సోమవారం పంపిణీ చేశారు. వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నూతన సభ్యులకు రుణాలు అందించినట్లు చైర్మన్ పాలెపు రామారావు తెలిపారు. కేంద్ర సహకార బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పుష్ప, సూపర్‌వైజర్ ప్రవీణ్‌కుమార్, సొసైటీ సీఈఓ దేవరపల్లి మురళీ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు..

చింతకాని: మండలపరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కుంచం లక్ష్మీనారాయణకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.20 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఓర్సు వీరభద్రం, రమేష్, లక్ష్మీనారాయణ, వెంకన్న, కృష్ణ, రాంబాబు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ విధానాన్ని రద్దు చేయాలి

సత్తుపల్లిటౌన్: నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని సత్యంపేటలో జరిగిన సభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు కందిమళ్ల నాగకిషోర్, నాగిరెడ్డి, అమర్లపూడి శరత్, రాజు, రాజారావు, విశ్వనాథం, వెంకటేష్, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ వారికేనా?'

ఎర్రుపాలెం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేవలం అధికార పార్టీ వారికే అందిస్తున్నారని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శీలం కవిత అన్నారు. ప్రభుత్వ అధికారులు అనర్హులను ఎంపిక చేయడం విచారకరమని, అధికార పార్టీ తీరుపై త్వరలోనే నిరసనలు చేపడతామన్నారు. కుడుముల మల్లికార్జునరెడ్డి, షేక్ మస్తాన్‌వలీ, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, హుస్సేన్, నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ఉన్నారు.

రైతులపై ప్రభుత్వాల వివక్ష

మధిర: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై వివక్ష చూపుతున్నాయని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఆరోపించారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో పాపినేని రామనర్సయ్య అధ్యక్షతన సోమవారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రుణమాఫీ చేయడంలో, రైతు భరోసా అందించడంలో ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయన్నారు. ఈ సదస్సులో నాయకులు మాదినేని రమేష్, డివిజన్ నాయకులు మడుపల్లి గోపాలరావు, శీలం నరసింహారావు, పడకంటి మురళి, తేలప్రోలు రాధాకృష్ణ, మహిళా సంఘం మండల అధ్యక్షులు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

చింతకాని: చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్‌కు నాయకులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పగడాల విఘ్నేష్, చింతల కృష్ణ, బక్క సత్యమూర్తి, నాయకులు నాగాచారి, సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్, బక్క శ్రీను, హరికృష్ణ, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

నిఘా పెంచాలి

ఎర్రుపాలెం: నకిలీ విత్తనాల విక్రయాలపై అప్రమత్తంగా ఉంటూ నిఘా పెంచాలని బీజేపీ మండల అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు, జిల్లా కార్యవర్గసభ్యులు నూతక్కి నర్సింహారావులు ఏవో శివసాయికు సోమవారం వినతిపత్రం అందజేశారు. గరికపాటి పురుషోత్తం, కాలసాని రాంబాబు, రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సుబ్బారావు ఉన్నారు.

స్కానింగ్ సెంటర్‌పై ఫిర్యాదు

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌పై కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, డీఎంఅండ్‌హెచ్ఓ కళావతిలకు సోమవారం ఫిర్యాదు చేసినట్టు పండూరు కిరణ్ తెలిపాడు. రిపోర్టులు మార్చి ఇవ్వడంతో తన భార్యకు ఇబ్బంది అయిందని తెలపడంతో విచారణ జరిపిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపాడు.

దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో సోమవారం దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మల్లారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో రైతువేదికలో సదస్సు నిర్వహించారు. మండల వైద్యాధికారి ఐ.రత్న మనోహర్, డాక్టర్ శ్రీకాంత్, టీబీ నోడల్ అధికారి పెద్దపుల్లయ్య, సురేష్, సంజయ్‌కుమార్, జ్యోతి, త్రివేణి, ఇందిర, జాగృతి తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలను స్మరిద్దాం..


మధిర: మధిర కోర్టులో..


బోనకల్: తహసీల్దార్ కార్యాలయంలో..


ముదిగొండ: పోలీస్ స్టేషన్‌లో..


కారేపల్లిలో..


కొణిజర్ల: తహసీల్‌లో..

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

ఎన్నో బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అమరుల త్యాగాలను స్మరించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యాసంస్థలు, కూడళ్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటాలు, స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


వైరారూరల్: వైరాలోని ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా వందనం చేస్తున్న అధికారులు


ఏన్కూరు: జెండా ఎగురవేస్తున్న ఎస్‌ఐ రఫీ


వేంసూరులో..


కల్లూరు: ఆర్‌డీఓ కార్యాలయంలో..


సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో..


సత్తుపల్లి: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


కల్లూరురూరల్: ఏఎంసీ కార్యాలయంలో..


తల్లాడలో..


చింతకాని: తహసీల్దార్ కార్యాలయంలో..

మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బండ్ల రాధాకృష్ణకు కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు సీడీఎంఏ తాజా విడుదల చేసిన జాబితాలో కమిషనర్‌గా రాధాకృష్ణకు పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

పరామర్శ

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాసరి శోభారాణి కుటుంబాన్ని వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శోభారాణి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, దుండేటి వీరారెడ్డి, అడపా అనీల్, నూతకాని జైపాల్, దానియేలు, కృష్ణమూర్తి, పిచ్చయ్యఉన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

కొణిజర్ల: మండలంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ చెరుకుమల్లి రవి, వైస్‌చైర్మన్ నెల్లూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ బాలాజీ మాట్లాడుతూ... మండలానికి 500 క్వింటాళ్ల జీలుగులు, 80 క్వింటాళ్ల జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు, డైరక్టర్లు పాపగంటి సుదర్శన్, సంక్రాంతి నరసయ్య సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి భూ భారతి సదస్సులు

చింతకాని: మండలంలో మంగళవారం నుంచి ఈ నెల 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కూరపాటి అనంతరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం చింతకాని, అనంతసాగర్, 4న నర్సింహాపురం, బస్వాపురం, 5న లచ్చగూడెం, రామకృష్ణాపురం, 6న కొదుమూరు, పందిళ్లపల్లి, 9న రాఘవాపురం, బొప్పారం, 10న వందనం, గాంధీనగర్ కాలనీ, 11న ప్రొద్దుటూరు, జగన్నాథపురం, 12న రేపల్లెవాడ, మత్కేపల్లి, 13న, నేరడ, తిమ్మినేనిపాలెం, 16న నాగిలిగొండ, తిరుమలాపురం, 17న కోమట్లగూడెం, చిన్నమండవ, 18న నాగులవంచ, పాతర్లపాడు, 19న సీతంపేట, 20న నాగులవంచ రేల్వేకాలనీ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

దేశానికే తలమానికంగా రేవంత్ పాలన

- జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు..!
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


విత్తనాలను పంపిణీ చేస్తున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: పదేళ్లలో విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుకుంటూ ఆ ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ దేశానికే తలమానికంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి రాణి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని పార్టీ శ్రేణులంతా అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా కష్ట పని చేస్తేనే విజయం సాధించగలుగుతారన్నారు. ఏ ప్రభుత్వంలో ఏ అవకాశం ఉన్నా రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లికి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

ఇందిరమ్మ పాలనకు పట్టం: ఎమ్మెల్యే రాగమయి

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన పథకాలే కాకుండా అనేక పథకాలు అమలు చేస్తూ నిష్పక్షపాతంగా లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఎంతో మంది బలిదానాలు చేసి ఆత్మార్పన చేస్తే సోనియమ్మ చలించిపోయి తెలంగాణ ఇచ్చిందన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్‌గౌడ్, ఏసీపీ రఘు, కమిషనర్ కె.నర్సింహా, నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఉడతనేని అప్పారావు, ఏడీఏ శ్రీనివాసరెడ్డి, దోమ ఆనంద్, భాగం నీరజ, దొడ్డా శ్రీనివాసరావు, గాదె చెన్నారావు, కమల్‌పాషా, తోట సుజలరాణి, చల్లగుళ్ల నర్సింహారావు, గణేష్, భరత్, గోలి శ్రీనివాసరెడ్డి, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే రాగమయి శంకుస్థాపన చేశారు. అనంతరం బిల్లుపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ సురేష్‌బాబు, హౌసింగ్ ఏఈ హస్మా, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్, గుర్రం శ్రీకాంత్, అడపా అనీల్, దీవెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, దిరిశాల వెంకట్రామయ్య, తూము వీరభద్రరావు, దుండేటి వీరారెడ్డి, హెచ్ఎం జోజప్ప, సామినేని రాణి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన


నివాళులర్పిస్తున్న సండ్ర, తదితరులు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాల్లో సోమవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ మేరకు అన్నారుగూడెంలో కోవెల కృష్ణయ్య ఇటీవల మృతి చెందగా నివాళులర్పించారు. అదేవిధంగా గోపాలపేటలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు సున్నా జానకిరామయ్యను పరామర్శించారు. మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మండల కార్యదర్శి డి.వెంకట్‌లాల్, కోసూరి వెంకటనరసింహారావు, కొమ్మినేని శ్రీనువాసరావు, మారెళ్ల దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వర్‌రావు, సుంకర రోశయ్య, నరసింహారావు, రాజారావు, గోపిశెట్టి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్


ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా: ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, గత పాలనలో కష్టాలు, కన్నీళ్లే మిగిలాయని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. సోమవరం వైరాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. బొర్రా రాజశేఖర్, కోసూరి శ్రీను, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, వెంకటేశ్వర్లు, కట్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ..

వైరారూరల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండలంలోని విప్పలమడక గ్రామంలో వ్యవసాయ, వ్యవసాయ యూనివర్సిటీ చేపట్టిన 'విత్తుకొద్ది పంట' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కేవీకే శాస్త్రవేత్త చైతన్య, ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏఓ మయాన్ మంజుఖాన్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, గరికపాడు, పూసలపాడు సొసైటీ చైర్మన్లు అయిలూరి కృష్ణారెడ్డి, గాలి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, కట్ల రంగారావు, వెంకటేశ్వరరావు, ఏఈఓలు వెంపటి కీర్తి, పరిటాల వెంకటనర్సయ్య, ఆలూరు వాసంతి, మేడా రాజేష్, సపావత్ సైదులు ఉన్నారు.

అవినీతిపై ఉద్యమించాలి

కారేపల్లి: అవినీతిపై యువత ఉద్యమించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర సోమవారం మండలంలోని ఎర్రబోడులో ప్రవేశించగా స్వాగతం పలికారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, వీరబాబు, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు రామారావు, కొండ య్య, ఉపేందర్, నరేష్, ముత్తారావు, మధు, సాయి, నాగరాజు, శ్రీను, సీతారాములు, రవి, ఇస్మాయిల్ ఉన్నారు.

అనుమతిలేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు


తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు

వేంసూరు: అనుమతి లేని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వి.శ్రీనివాసరెడ్డి అన్నారు. వేంసూరు మండలంలోని విత్తనాల, ఎరువుల పురుగు మందుల దుకాణాలను వేంసూరు టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం తనిఖీ చేశారు. యాజమానులు ఎప్పటికప్పుడు ధరల పట్టికలను అప్‌డేట్ చేయాలని సూచించారు. టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు ఎస్సై కవిత, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఏఓ రాంమోహన్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

కల్లూరురూరల్: లంబాడీ హక్కుల సాధనకు ఈ నెల 8న ఖమ్మంలో నిర్వహించనున్న ఉద్యమ కార్యాచరణ సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని హనుమతండాలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు దశరథ్‌నాయక్, బాణోత్ నందునాయక్, రామారావు, శ్రీను, రామకృష్ణ నాయక్, బద్రిబాయి, వంశీనాయక్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఏన్కూరు: పార్టీ బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. మండల పరిధిలోని తిమ్మారావుపేటలో పార్టీ మండల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్, బాణోతు రాంబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

పరిశుభ్రతే లక్ష్యంగా..

- మున్సిపాల్టీల్లో వందరోజుల కార్యాచరణ
- ఒక చర్య– ఒకమార్పు నినాదంతో..

సత్తుపల్లిటౌన్: వర్షాకాలం ప్రారంభమౌతున్న నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ సీజన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేందుకు వందరోజుల కార్యచరణ చేపట్టింది. వార్డుల వారీగా ప్రజలతో కలిసి సోమవారం నుంచి సెప్టెంబర్ 10 వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనన్నారు. జిల్లాలోనే సత్తుపల్లి, మధిర, వైరా, కల్లూరు మున్సిపాల్టీల్లో ఒక చర్య–ఒక మార్పు నినాదంతో స్వచ్ఛంద, సామాజిక, స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా పరిశుభ్రతపై ర్యాలీలు, కళా ప్రదర్శనలు, చిత్రలేఖనం, క్విజ్, రంగోళి తదితర పోటీలు నిర్వహించనున్నారు.

పరిశుభ్రతే శ్రీరామరక్ష..

ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అదే శ్రీరామరక్ష అని మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ అన్నారు. సోమవారం వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం సందర్భంగా పట్టణంలో ర్యాలీ, స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. మేనేజర్ మైసా శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, ఏఈ సురేష్, మెప్మా ఉద్యోగులు ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

మధిర: మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

వైరా: వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌కు సంబంధించి ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. మెప్మా టీఎంసీ వెంకటేశ్వర్లు, ఇంజనీర్ వెంకట్రావ్, తదితరులు ఉన్నారు.


సత్తుపల్లి టౌన్ ర్యాలీలో మున్సిపల్ ఉద్యోగులు


మధిరలో..


వైరాలో..

వందరోజుల ప్రణాళికలో..

సురక్షితమైన తాగునీటి సరఫరా, ప్లాస్టిక్ నియంత్రణ, మురుగు నిర్వహణ, పచ్చదనం పెంపు తదితర 50 అంశాలు వందరోజుల ప్రణాళికలో ప్రభుత్వం రూపొందించి కార్యాచరణ చేపట్టింది.

- → మురుగు కాలువల్లోని పూడిక తొలగించటం. పారిశుద్ధ్య కార్మికులు, పరికరాలు సమకూర్చటం.
- → వర్షం నీరు సక్రమంగా ప్రవహించేలా రహదారులపై చెత్తాచెదారం తొలగింపు.
- → తడి, పొడి చెత్తను వేరుచేసేలా అవగాహన కల్పించటం. పరిశుభ్రతపై ఇంటింటికి స్టిక్కర్లు అంటించటం.
- → ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత, చెత్తను వేరు చేయడంపై స్వయం సహాయక సంఘాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎన్‌జీఓలను భాగస్వామ్యం చేయటం.
- → రద్దీ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయటం.
- → సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, నిల్వ నీటిలో దోమల లార్వా నివారణకు ఆయిల్‌బాల్స్, గంబూసియా చేప పిల్లలను వదలటం.
- → స్వచ్ఛతపై క్విజ్, పెయింటింగ్, రంగోళీ పోటీలు నిర్వహణ.
- → తడిచెత్తతో సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన, పాఠశాలల్లో కంపోస్టు యూనిట్ ఏర్పాటు.
- → సులభ్‌కాంప్లెక్స్‌ల నిర్వహణ, వినియోగంపై పర్యవేక్షణ
- → పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, నీటి ట్యాంకుల శుద్ధీకరణ
- → అనుమతి లేని భవనాలు, అదనపు నిర్మాణాలు గుర్తించి భువన్ సర్వేతో పన్ను విధించటం